ప్రజాశక్తి

శనివారం 28 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

బదిలీలు నిర్వహిస్తున్న ఎస్పీ తుషార్‌దూడి

పోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యత

- కోరిన చోటకు బదిలీ చేశాం..
- నిబద్ధతతో విధులు నిర్వహించాలి
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు
- ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని, అదే సందర్భంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరంగా తీసుకునే చర్యలు కూడా తీవ్రంగా వుంటాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ పోలీస్ సిబ్బందికి తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి 'పోలీస్ గ్రీవెన్స్ డే' కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. సిబ్బంది వారికి వున్న శాఖపరమైన సమస్యలు, వ్యక్తిగత, ఆరోగ్యపరమైన సమస్యల కారణంగా బదిలీలు సంబంధిత విషయాల గురించి ఎస్పీకి విన్నవించుకున్నారు. 'గ్రీవెన్స్ డే'లో కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ వరకు మొత్తం 175 మంది పోలీస్ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించి వారు కోరుకున్న పోలీస్‌స్టేషన్‌లకు బదిలీ చేశారు. ఒకే పోలీస్‌స్టేషన్‌లో 5 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన 73 మందికి, ఆరోగ్య పరమైన, వ్యక్తిగత సమస్యలతో బదిలీ కోరుకున్న 102 మందికి మొత్తం 175 మంది పోలీస్ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సీనియార్టీ ఆధారంగా వరుసగా ఒక్కొక్కరినీ పిలిచి.. జిల్లాలోని పోలీస్‌స్టేషన్‌లలో ఉన్న ఖాళీల వివరాలు స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఖాళీల ఆధారంగా సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. బదిలీలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా, నిర్వహించడం పట్ల పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వ్యక్తిగత, శాఖపరమైన సమస్యలను పరిష్కరించడానికి 'గ్రీవెన్స్ డే' ▶ 2లో

బదిలీల్లో తుది నిర్ణయం..

లోకేష్ టీమ్‌దే..!

- జిల్లా అధికారులపై ఎమ్మెల్యేల సిఫార్సులు బుట్టదాఖలు
- సర్వేలు చేసి వడపోతలతో పోస్టింగులు ఇచ్చిన ప్రభుత్వం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా అధికారుల నియామకాల్లో పాలకపక్ష ఎమ్మెల్యేల సిఫార్సులు అన్నీ బుట్టదాఖలే అయ్యాయి. ఒకర్దిరు తప్ప అందరినీ సిఎం చంద్రబాబునాయుడు తనయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ టీమ్ ఎంపిక చేసింది. ఆచీతూచీ నియామకాలు చేపట్టింది. సర్వేలు చేశారు. గత ప్రభుత్వంలో ఎలా చేశారు? నిజాయతీగా ఉన్నారా? వైసిపికి అంటకాగారా? తెలుగుదేశం నేతలను ఇబ్బంది పెట్టారా? పనితీరు, సమర్థత వంటి విషయాలను అన్ని కోణాల్లో రాబట్టారు. ఈ కోణంలో కొందరు పార్టీకి విధేయులుగా ఉన్నవారికి పోస్టింగులు రాలేదు. దీంతో పాలకపక్ష ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారు. అంతా పైనుంచే చేశారనే చర్చ సాగుతోంది. ఇలాగైతే ఎలా..? అనుకుంటున్నారు. మంత్రులతోనూ ఎమ్మెల్యేలు ఈ విషయాలను చర్చిస్తున్నారు.

కలెక్టర్ విషయంలోనే నేరుగా ప్రభుత్వం జిల్లా మంత్రితో గానీ, ఎమ్మెల్యేలతో గానీ సంప్రదింపులు చేయలేదు. ఆఖరు నిమిషంలో మంత్రి డోలావీరాంజనేయస్వామికి సమాచారం మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు జిల్లా అధికారులకు కొందరికి పోస్టింగులు ఇచ్చారు. అయితే ఇంకా చేరలేదు. అంతా లోకేష్ టీమ్ సర్వేల ఆధారంగానే జరిగాయి. ఎమ్మెల్యేలు సూచించిన వారికి పోస్టింగులు రాలేదు. రెండు నెలలుగా సిఫార్సు లేఖలు తీసుకొని నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. పోస్టింగు ఆర్డర్లు చూసి అందరూ నివ్వెరపోతున్నారు. డూమా పీడీగా రమేష్‌బాబుకు జిల్లా ఎమ్మెల్యేలు సిఫార్సు చేయగా ఆ పోస్టులో జాలయ్య అనే అధికారిని వేశారు. జడ్పీ సిఇఒగా కృష్ణను సూచించారు. ఆయనకూ రాలేదు. జడ్పీ సిఈఓగా నెల్లూరు జిల్లా డిప్యూటి సిఈఓగా పనిచేస్తున్న చిరంజీవిని వేశారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు అధికారిగా వెంకట రెడ్డిని అందరూ సూచించారు. ఈయనకూ రాలేదు. వసుంధర అనే మహిళా అధికారిని వేశారు. జిల్లా పంచాయతీ అధికారిగా వెంకటలక్ష్మిని సిఫార్సు చేయగా అందుకు భిన్నంగా గొట్టిపాటి ▶ 2లో

పర్యాటక రంగ అభివృద్ధికి

ప్రత్యేక చర్యలు

- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా
- స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల అమలు
- ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

మాట్లాడుతున్న కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచ దేశాలన్నీ పర్యాటక రంగంపై దృష్టి సారిస్తున్నాయని, ఈ రంగ అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా విద్యార్థులకు సూచించారు. ఒంగోలు ఆంధ్రకేసరి విద్యాకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక రంగం ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. పర్యాటక దినోత్సవాన్ని విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నేడు పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని, విద్యార్థులు ఈ రంగానికి సంబంధించిన నైపుణ్యాన్ని విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థీ వారి ప్రదేశంలో, జిల్లాలో, రాష్ట్రంలో, దేశంలో ఏయే పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి, వాటి విశిష్టత తెలుసుకొని వెళ్లి చూడాలన్నారు. పర్యాటక ప్రదేశాల్లో పర్యటించే సందర్భంలో ఆ ప్రాంత విశేషాలు, భాషా, ఆ ప్రాంత సంస్కృతి వంటి ఎన్నో విషయాలు తెలుసుకోవటంతో వారిలో కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందుతుందన్నారు. ప్రతి విద్యార్థీ ప్రతి రోజూ న్యూస్ పేపర్ చదివేలా అలవాటు చేసుకోవాలని, తద్వారా సమాజంలో జరుగుతున్న విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను ఆమలు చేస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో లక్ష్యాలను సాధించుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లాలో పర్యాటక ప్రదేశాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పర్యాటక శాఖాధికారి బెన్హర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం తరువాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం పర్యాటక రంగమన్నారు. పర్యాటకం, శాంతి అనే థీమ్‌తో 2024 ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో చారిత్రిక దేవాలయాలు, స్మారక చిహ్నాలు, బీచ్‌లు, రిజర్వాయర్లు, పర్యావరణ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయన్నారు. వీటిని పర్యాటక ప్రదేశాలుగా మరింతగా అభివద్ది చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐఒ ఏ.సైమన్ విక్టర్, జిల్లా యువజన సమన్వయకర్త కమల్ సా, స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ఆంధ్రకేసరి విద్యాకేంద్రం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పర్యాటక రంగ ప్రాధాన్యత, అవసరాలను వివరించారు. కార్యక్రమంలో ఆంధ్రకేసరి విద్యా కేంద్రం వైస్ ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నేతలు

ముసికి సాగర్ నీరివ్వాలి

ఎన్ఎస్‌పి ఎస్ఇకి రైతుసంఘం వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ముసికి 1 టిఎంసి సాగర్‌నీరు వదిలి నదీ పరివాహక ప్రాంత ప్రజలను ఆదుకోవాలని నాగార్జునసాగర్ ఒంగోలు సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను రైతు సంఘం నేతలు కోరారు. ఈ మేరకు స్థానిక ఎన్ఎస్‌పి ఎస్ఇ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను రైతు సంఘం నేతలు కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జుజ్జూరి జయంతిబాబు, పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు పడక ముసి పరివాహన ప్రాంతంలో పైర్లు వేయలేపోయారని, మంచినీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముసికి ఒక టిఎంసి సాగర్ నీరు ఇవ్వటం ద్వారా ఆ ప్రాంత 45 గ్రామాల ప్రజలను ఆదుకోవచ్చున్నారు. లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రానికి పోతున్న ఈ పరిస్థితులలో ఒంగోలు బ్రాంచి కాలువకు 1500 క్యూసెక్కుల నీళ్లు ఇవ్వటం ద్వారా రామతీర్థం రిజర్వాయర్ నింపి అలుగు ద్వారా ముసికి నీటిని వదలవచ్చని సూచించారు. గత రెండు సంవత్సరాలలో ఈ విధంగా ముసికి నీళ్లు వచ్చినట్లు గుర్తు చేశారు. వివిధ మేజర్లు, వెలుగువారిపాలెం ఎస్కేప్ ద్వారా ముసికి నీరు నడపవచ్చని, ఆవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రతినిధివర్గం ఎస్ఇను కోరారు. గతంలో కలెక్టర్ ప్రకాశం జిల్లాలో వరి సాగుకు నీరు ఇవ్వటం లేదని చేసిన ప్రకటనపై ప్రతినిధి వర్గం ప్రశ్నించారు.

ముసిని నీళ్లు వదిలే ఏర్పాట్లు చేస్తాం..

ఎస్ఎస్‌పి ఎస్ఇ నాగ మురళీమోహన్

రైతు సంఘం చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఎస్ఎస్‌పి ఎస్ఇ నాగమురళీమోహన్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు పూర్తిస్థాయిలో నీటిని తీసుకోవటానికి ▶ 2లో

పోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బంది స్వయంగా కలిసి వారి సమస్యలను చెప్పవచ్చున్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామన్నారు. నిష్పక్షపాతంగా బదిలీ ప్రక్రియ నిర్వహించి, సిబ్బంది ఎంచుకున్న పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది బదిలీపై వెళ్ళిన పోలీస్ స్టేషన్లో నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరంగా తీసుకునే క్రమశిక్షణ చర్యలు తీవ్రంగా వుంటాయని గ్రహించి.. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏ సెక్షన్ సూపరింటెండెంట్ షేక్ కరీముల్లా ఖలీషావలీ, ఎస్‌బి సిఐ జి నారాయణ, సిసి హరికష్ణ, ఐటీ కోర్ ఎస్ఐ నాయబ్‌రసూల్, నరేంద్ర సుభాష్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ముసికి సాగర్ నీరివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నతాధికారులతో మాట్లాడతానని, ఆ విధంగా రిజర్వాయర్‌ను నింపి ముసికి నీటిని వదలటానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. వరి సాగుకు నీరు ఇచ్చే విషయమైం మరలా చర్చించామని, జిల్లాలో వరి సాగుకు నీరు ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. ప్రాజెక్ట్‌లు నిండి పుష్కలంగా నీరు ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె మాబు, వి.బాలకోటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కెజి మస్తాన్, ముప్పరాజు బ్రహ్మయ్య, ఎపి రైతు కూలి సంఘం నాయకులు పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఈ నెల 26వ తేదీన మైనంపాడులో జరిగిన జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో వెలుగొండ స్కూల్‌లో 8, 9 తరగతుల విద్యార్థులు అదిత్య, సుశాంత్, చైతన్య, రంగశివ అండర్-14/17 విభాగంలో ఎంపికయ్యారు. వీరు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ విద్యార్థులను పిఇటి, పిడిలను ప్రిన్సిపల్ సాతులూరి వెంకటేశ్వరరావు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

బదిలీల్లో తుది నిర్ణయం లోకేష్ టీమ్‌దే..

(మొదటిపేజీ తరువాయి)

వెంకటనాయుడును వేశారు. ఒంగోలు ఆర్డీఓగా విశ్వేశ్వరరావును వేయాలని ఎమ్మెల్యే దామచర్ల కూడా సూచించారు. ఆయనకే లెటర్ ఇచ్చారు. అయితే ఆయనకూ పోస్టింగు ఇవ్వలేదు. పై నుంచి లక్ష్మీప్రసన్న అనే మహిళా అధికారిని వేశారు. ఎమ్మెల్యేలకూ సమాచారం లేదని తెలుస్తోంది. ట్రాన్స్‌కో ఎస్ఈగా కట్టా వెంకటేశ్వర్లు పేరును సిఫార్సు చేశారు. ఈయనకు పోస్టింగు వస్తుందా? లేదా? అన్నదీ చూడాలి. విద్యుత్‌శాఖా మంత్రిగా గొట్టిపాటి ఉన్నందున ఈయనకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లా నేతల సిఫార్సులకు ప్రాధాన్యత ఇవ్వక తప్పదు. అయితే ఇంకా ఎవరికీ పోస్టింగు ఇవ్వలేదు. నేడో రేపో ఆర్డర్లు వస్తాయంటున్నారు. ఇంకా పలుశాఖలకు అధికారులను కొత్తగా వేయాల్సి ఉంది. వారిపైనా సర్వేలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన వారిపై ఉన్న సర్వే సమాచారం కూడా పై నుంచి చెబుతున్నారు. రిపోర్టు బాగా లేనందునే వేయలేదంటున్నారు. జడ్పీ బదిలీల్లోనూ రగడ నడుస్తోంది. జడ్పీ ఛైర్‌పర్సన్ వైసిపి నుంచి ఉన్నందున అధికారపార్టీ ఎమ్మెల్యేలకూ, జడ్పీ పాలకపక్షానికి మధ్య సమన్వయం లేకుండా పోయింది. ఎమ్మెల్యేలు సూచించినట్లుగానే అన్ని నియోజకవర్గాల్లో బదిలీలు చేశారు. దర్శిలోనూ ఎమ్మెల్యే చెప్పినట్లు చేయడంతో అక్కడ తెలుగుదేశం ఇన్‌ఛార్జి అంగీకరించనందున వివాదాలు తెరపైకి వచ్చాయి. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు చెప్పినట్టు చేసినందున దర్శిలోనూ ఎమ్మెల్యే సూచించినట్లుగా అధికారులను వేసుకోవాలి కదా? అని బూచేపల్లి వర్గీయులు అంటున్నారు. ఇక జిల్లా అధికారుల విషయంలో పాలకపక్ష ఎమ్మెల్యేలకూ, మంత్రి డోలా వీరాంజనేయస్వామికి మధ్య కూడా కొంత సమన్వయలోపం కనిపిస్తోంది. అందరూ ఒకే అభిప్రాయంలో లేరు. ఎవరి ఇష్టమొచ్చినట్లుగా వాళ్లు లేఖలు ఇచ్చారు. ఆఖరులో మంత్రి దృష్టికి తెచ్చారు. బదిలీలపై కూర్చుని చర్చించిన దాఖలాల్లేవు. అదే బాపట్ల జిల్లాలో మంత్రి గొట్టిపాటి, అనగాని సత్యప్రసాద్ ఇద్దరూ చర్చించుకుని అన్నీ సజావుగా చేసుకున్నారు. అయితే అక్కడా పైనుంచే సర్వేలు చేసి వేసినా కొందరి విషయంలో మంత్రుల సిఫార్సులను పరిగణలోకి తీసుకున్నారు. ఏదేమైనా బదిలీల్లో జిల్లా ప్రజాప్రతినిధుల పాత్ర ఎండమావిగానే ఉంది. అందరినీ పై నుంచి వేసినందున పాలనలో ఎలా ఉంటుందనే దానిపై తర్జనభర్జన సాగుతోంది. ఇక సిఫార్సులేఖలు తీసుకున్న అధికారులకు పోస్టింగులు రానందున ఇరకాటంలో పడ్డారు. ప్రాధాన్యత లేని పోస్టుల్లోనే సర్దుకునే పరిస్థితి వచ్చింది.

హాకీ బాల బాలికల జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఎంపికైన అండర్-17 బాలుర జట్టు

మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 బాల బాలికల హాకీ జిల్లా జట్ల ఎంపికలు గురువారం జరిగాయి. ఈ ఎంపికలకు జిల్లాలోని పలు హైస్కూళ్ల నుంచి 190 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పీఈటీ తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో వివిధ జిల్లాలలో జరగబోయే రాష్ట్రస్థాయి టోర్నమెం ట్లలో పాల్గొంటారని ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ కే వనజ తెలిపారు. ఎంపిక సందర్భంగా క్రీడలను చీమకుర్తి జవహర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బంధ రాకేష్ ప్రారంభించారు. ముగింపు కార్యక్రమంలో పమిడి రవితేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు డీవిఎల్ నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్స్ శ్రీనివాసులు, రవీంద్ర, విద్యా కమిటీ చైర్మన్ బ్రహ్మయ్య, డైట్ సూపరింటెండెంట్ జగన్, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఓబుల్ తదితరులు పాల్గొన్నారు.

పొదిలి సబ్ రిజిస్ట్రార్‌గా నీరజ

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి సబ్ రిజిస్ట్రార్‌గా బి నీరజ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను కార్యాలయ సిబ్బంది, స్టాంప్ వెండర్లు, రైటర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కనిగిరి అభివృద్ధికి ప్రత్యేక కృషి: ఎంపీపీ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన జరిగింది. మండల స్థాయి అధికారులు, పాలక వర్గ సభ్యులు పాల్గొనగా శాఖల వారిగా అభివృద్ధిపై సమీక్షను నిర్వహించారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఏఈగా సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

మర్రిపూడి మండల విద్యుత్ శాఖ ఏఈగా ఎదురు సుబ్బారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కురిచేడు ఏఈగా పనిచేస్తూ బదిలీపై మర్రిపూడికి వచ్చినట్లు సుబ్బారెడ్డి తెలిపారు. గ్రామాల్లో 24 గంటలు విద్యుత్ సప్లై అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఆర్‌డిఎస్‌సి బోర్డు కింద గృహాలన్నిటికీ త్రీఫేస్ విద్యుత్తు సప్లై చేయనున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 104/2023

యర్రగుంట్ల శ్రీనివాసరావు ...... వాది
వర్సెస్
ఇటికల అల్లూరయ్య ..... ప్రతివాది

టు,
ఇటికల అల్లూరయ్య, తండ్రి: పెద్ద నాగయ్య
నివాసం: యేగినాటి కోటయ్య వీధి,
యర్రగొండపాలెం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

వాది మీ పైన బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నందున ఆ దావాలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ:04-10-2024కి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై దావాలో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 04-10-2024

శ్రీ జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9000450215.

మహారాజ శ్రీ ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారికోర్టులో
O.S.No.538/2020

కెనరా బ్యాంక్, కర్నూల్ రోడ్డు బ్రాంచ్, ఒంగోలు
రిప్రజంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్ .... వాది
మరియు
నార్నే ఉమాదేవి మరొకరు ....ప్రతివాదులు

To:
D2: Kalvakuri Mahesh Babu Son of Srinivasulu, R/o. Door No.37-1-434(15), 1st lane Ramnagar, Ongole, Prakasam District.

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా, కోర్టుద్వారా, నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసులు పంపడమైనది. కావున మీరు 04-10-2024వ తేదీన పైకోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గానీ, లాయరు ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల మీపరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

వాయిదా తేది : 04-10-2024

ఇట్లు
బొడ్డు రామలింగం
వాది తరపున న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పదవ తరగతి ధ్రువ పత్రము పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ కొత్త డొంక కాలనీకి చెందిన పూరిమెట్ల ఈశ్వర్ కృష్ణ సాయి తండ్రి శ్రీనివాసులుకు చెందిన పదవ తరగతి ధ్రువపత్రము ఇటీవల మా ఇంటి నుండి మున్సిపల్ ఆఫీసుకు పని నిమిత్తం వెళ్ళగా మున్సిపల్ ఆఫీస్ ఏరియాలో పోయినది ఎంత వెతికినను దొరకలేదు, 2021-2022 విద్యా సంవత్సరంలో ఈస్ట్ గంగవరం, గంగా హై స్కూల్ లో చదువుకున్న నాకు చెందిన ధ్రువపత్రం బేరింగ్ రోల్ నెంబర్ :2216148518, ఎవరికైనా దొరికిన వారు ఈ క్రింది చిరునామా కు తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
పూరిమెట్ల ఈశ్వర్ కృష్ణసాయి
తండ్రి శ్రీనివాసులు
కొత్తడొంక
డోర్ నెంబర్ : 7-1053/1
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. నెం: 172/2024
ఇన్
ఇ.ఎ. నెం: 132/2023
ఇన్
ఇ.పి. నెం: 44/2017
ఇన్
ఓ.ఎస్. నెం: 157/2015

1.దూదేకుల మలాన్షవలి చనిపోయినందున వారసులు
2. దూదేకుల పీరంబి మరియు ఇతరులు ...... పిటీషనర్లు
వర్సెస్
1. దిగదారి శ్రీనివాసులు మరియు ఇతరులు ..... రెస్పాండెంట్లు

టు,
ఆర్-2). దూదేకుల మహమ్మద్ ఖాశిం,
అలియాస్ షేక్ మహమ్మద్ ఖాశిం
తండ్రి: సులేమాన్,
నివాసం: ఇంటి నెం: 8-22, నెహ్రూ బజారు, పాత దేసువీరయ్య హాస్పటల్ ఎదురు, బేస్తవారిపేట గ్రామం,మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పిటీషనర్స్ మీ పైన పై నెంబరు ఇ.పిలో క్లెయిమ్ పిటీషన్ ఇ.ఎ. 132/2023 నందు దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషన్ పెండింగ్‌లో ఉండగా ఒకటవ పిటీషనర్ చనిపోయినారు. కావున ఒకటవ పిటీషనర్ వారసులు సదరు క్లెయిమ్ పిటీషన్‌లో చేరుట కొరకు ఇ.ఎ.172/2024 పిటీషన్ దాఖలు చేసి ఉన్నందున ఆ పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు వారు తేదీ: 04-10-2024కి వాయిదా వేసిఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ శ్రీకోర్టు వారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 04-10-2024

శ్రీ.జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9000450215.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి : మార్కాపురం
MVOP.No: 1/2019

బిట్వీన్
ఆవుల హనుమాయమ్మ .... పిటీషనర్
మరియు
సయ్యద్ నాయబ్‌రసూల్ మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

To
R1) సయ్యద్ నాయబ్ రసూల్, తండ్రి ఆహ్మాద్
D.No:1-25 ఓనర్ ఆఫ్ ద జిప్
B.No:APTU3383
నివాసము కంభం గ్రామము, మండలము
ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటీషన్‌లో మీరు 1 రెస్పాండెంట్ ఆయియున్నారు. మీకు పిటీషనర్ ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ చేరని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా MVOP.No:1/2019 నోటీసు జారీచేయమని ఆర్డర్ చేసియున్నారు. కావున మీరు ది.30-09-2024 ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టువారు యెదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఎన్.మెహన్‌దాస్
కొమ్ము విశాల్‌కాంత్
అడ్వకేట్స్

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 369/2022

దావులూరి లక్ష్మీప్రసన్న .... వాది
Vs
దావులూరి కృష్ణమూర్తి మరియు ఇతరులు ...ప్రతివాదులు

To
D2) దావులూరి శ్రీకాంత్ S/o కృష్ణమూర్తి
మామిళ్ళపల్లి గ్రామం, సంతమాగులూరు మండలం,
బాపట్ల జిల్లా.

పై నంబరు దావాని వాది షెడ్యూలు దాఖలా ఆస్తిలో బాగపంపిణీ చేయమని కోరుచూ దావాని దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో మీరు తేది :05-11-2024న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటలు లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ అక్షేపణలు తెలుపుకునేది. లేనిచో దావాని మీపరోక్షముగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

మోతుకూరి శుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం: 53/2023

కొగటం రామలింగయ్య ..... పిటీషనర్
వర్సెస్
1.రావిపాటి ప్రసాద్ మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు

టు,
ఆర్-8) : ఇదకంటి నారాయణ
తండ్రి: నరసింహులు,
నివాసం: టైలర్స్ కాలనీ, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పిటీషనర్ మీ పైన పై నెంబరు ఐ.పి.ని పై కోర్టు నందు కేసు దాఖలు చేసి ఉన్నందున ఆ కేసులో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ : 03-10-2024కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా లాయరు గారి ద్వారా గానీ శ్రీకోర్టువారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 03-10-2024

శ్రీ జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9000450215.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంటగది ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చలువాది వెంకటేశ్వరరావు బ్రదర్స్ వంట గదిని నిర్మించారు. పాఠశాలలో వంటగది లేక మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి తెలుఉకున్న పాఠశాల పూర్వ విద్యార్థి, నాగార్జున, విశ్రాంత ప్రొపెసర్ చలువాది వెంకటేశ్వరరావు స్పందించి రూ.5లక్షలతో వంటగది నిర్మించారు. జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి. జవహర్ చేతుల మీదుగా శుక్రవారం వంట గదిని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు

వంటగదిని ప్రారంభిస్తున్న డాక్టర్ బి జవహర్

నందించిన పూర్వ విద్యార్థి చలువాది వెంకటేశ్వరరావు బ్రదర్స్‌ను అభినందించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ చలువాది రమేష్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించాలన్నారు. అనంతరం దాత చలువాది వెంకటేశ్వరరావు దంపతులను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరీ నారాయణ, హరిప్రియ గ్రానైట్ అధినేత నూనె వెంకటసుబ్రహ్మణ్యం, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నూనె హేమసుందరావు, చలువాది సుబ్బారావు, నాగేశ్వరరావు, శ్రీహరి, శివప్రసాదు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలపాటి నరసింహారావు, నూనె శివ, పాఠశాల పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ

పోషకాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి- తర్లుపాడు

పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని సిడిపిఒ సుశీలా దేవి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషకాహార మాసోత్సవాలు శుక్రవరాం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తప్పని సరిగా పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం అంగనాడీలు తయారు చేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కష్ణవేణి, ఉపాధ్యాయులు గోసు శ్రీనివాసులు, అంగన్‌వాడీలు లలిత, పద్మావతి, సత్య నారాయణమ్మ,శివమ్మ,అచ్చమ్మ, నాసరమ్మ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-చీమకుర్తి : పెన్షనర్ల సంఘం కార్యాలయ భవనిర్మాణానికి స్థలం కేటాయించాలని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మర్రి లక్ష్మినారాయణ, బండ్ల డేవిడ్ కోరారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ కుమార్‌కు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. నక్కలవాగు ప్రాంతంలోని ప్రభుత్వం కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆజాద్,నారాయణరావు, రమణారెడ్డి, దోమల పుల్లయ్య, హరిప్రసాదు, కోదాటి సుబ్బారావు, బండి వెంకటేశ్వర్లు, నందం కోటేశ్వరరావు, దొంతు సోమయ్య పాల్గొన్నారు.

ఎరిక్షన్‌బాబును కలిసిన సబ్ రిజిస్ట్రార్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబును జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ సుల్తాన్ బాషా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువ కప్పి బోకే అందజేశారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా విధులు నిర్వహించి ప్రజా మన్ననలు పొందాలని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ ఉద్యోగులు

ప్రజాశక్తి - గిద్దలూరు : గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని స్థానిక పార్టీ కార్యాలయంలో కంభం విద్యుత్ ఎడి కేసరి శ్రీనివాసరెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాల, శాలువా సన్మానించారు. కంభం మండలంలో ప్రజలకు, రైతులకు ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యుత్ ఎడికి సూచించారు. ఈ కార్యక్రమంలో కంభం, బెస్తవారిపేట, గిద్దలూరు ఎఇలు నరసయ్య, ఎస్ఎస్. రావు, నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర్లు మేడం భాస్కర్ రెడ్డి, గోపిరెడ్డి,చిన్న కాశిరెడ్డి పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం అడిగే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని డిప్యూటీ తహశీల్దారు ఎన్. జయలక్ష్మి తెలిపారు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి, రైతులకు సమాచార హక్కు చట్టం- 2005పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 12/10/2005 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు ఈ చట్టం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారాన్ని పొందవచ్చున్నారు అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబు దారీతనం తీసుకు రావచ్చున్నారు తద్వారా అవినీతిని అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చునని తెలిపారు. ఎఒ

మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దారు జయలక్ష్మి

వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో సెక్షన్ 5(1) మేరకు పౌర సమాచార అధికారి మరియు సహాయ పౌర సమాచార అధికారి వివరాలకు సంబంధించిన బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తుదారుడు అడిగిన సమాచారాన్ని 30 రోజులోపు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్‌కు అభినందనలు

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

మార్కాపురం జాయింట్ వన్ సబ్ రిజిస్ట్రార్‌గా పి. గిరిజ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన జాయింట్ వన్ సబ్ రిజిస్ట్రార్ నజ్మల్ హుస్సేన్ గుంటూరు జిల్లా పెదకూరపాడు ఎస్ఆర్ఒకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గిరిజ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రయ విక్రయదారులకు రిజిస్ట్రేషన్‌లో ప్రక్రియలో ఏదైనా సమస్యలు ఎదురైతే తనను నేరుగా సంప్రదించ వచ్చునన్నారు. అనంతరం పి.గిరిజకి డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్స్, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నజ్మల్ హుస్సేన్‌కు వీడ్కోలు

బదిలీపై వెళ్తున్న నజ్మల్ హుస్సేన్‌ను డాక్యుమెంట్ రైటర్స్ శుక్రవారం సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నజ్మల్ హుస్సేన్ మాట్లాడుతూ మార్కాపురంలో పని చేసినందుకు తాను సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం

సబ్‌రిజిస్ట్రార్‌కు అభినందనలు తెలుపుతున్న దస్తావేజ్ లేఖర్లు

దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ పీరా, దస్తావేజు లేఖరులు తాళ్లపల్లి సుబ్బారావు, పిన్నిక సుబ్బయ్య, స్టార్ మస్తాన్, షేక్ జహీర్ రాజ్, పిన్నిక శివ, షేక్ మున్వర్, షేక్ నాసర్ సాహెబ్, షేక్ యాసీన్ అహ్మద్, దేవానంద్, ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, షేక్ మొహమ్మద్ రఫీ, ఐ.కిరణ్ కుమార్, షేక్ కలాం, కుమార్, భూదాల థామస్, రామిరెడ్డి, సీతారెడ్డి, లక్ష్మీరెడ్డి, మల్లెబోయిన శ్రీను పాల్గొన్నారు.

రహదారి వెంబడి ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు నుంచి ఒంగోలు వైపు వెళ్లే ఆర్ అండ్ బి, ఆర్‌టిసి డిపో వైపు వెళ్లే రోడ్డులోని ఆక్రమణలను అధికారులు శుక్రవారం తొలగింరురు. అయితే ఆక్రమణ స్థలంలో కొంత మంది పర్మినెంటుగా నిర్మించుకున్న శాశ్వత భవనాలను మాత్రం తొలగించలేదు. చిరు వ్యాపారులు తాత్కాలికంగా నిర్మించుకున్న షెడ్లను తొలగించారు. శాశ్వత భవనాలను తొలగించ కుండా తాము

ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

తాత్కాలికంగా నిర్మించుకున్న షెడ్లను తొలగించడ ఏమిటని బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై టంగుటూరు పంచాయతీ కార్యదర్శి జగదీష్‌ను వివరణ కోరగా ఆక్రమణ తొలగింపులో పంచాయతీకి ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. తాను ప్రస్తుతం సెలవులో ఉన్నట్లు తెలిపారు. ఆర్ అండ్ బి ఎఇ శ్రీకాంత్‌ను వివరణ కోరగా తాను సెలవులో ఉన్నట్లు తెలిపారు.

బైకును ఢీకొన్న బొలెరో
తాత మృతి.. మనుమడికి గాయాలు..

ప్రజాశక్తి-పెద్దారవీడు

బొలెరో వాహనం బైకును ఢీకొన్న ఘటనలో తాత అక్కడిక్కడే మృతిచెందాడు. మనుమడికి గాయాల య్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని తోకపల్లి గ్రామ సమీపంలో 565 జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మార్కాపురానికి చెందిన షేక్ ఖాసిం సాహెబ్ (58) అక్కడికక్కడే మతి చెందాడు. షేక్ మహబూబ్‌సాహెబ్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో మార్కాపురం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. కురిచేడులో తమ బంధువు మృతిచెందడంలో మృతుడు కాసిం సాహెబ్, తన మనుమడు మహబూబ్ సాహెబ్ కలిసి బైకుపై అక్కడి వెళ్లాడు. బాధితులను పరామర్శించి స్వగ్రామానికి బయలు దేరాడు. బైకు తోకపల్లి వద్దకు వచ్చేసరికి కొమరోలు నుంచి గుంటూరు వెళుతున్న బోలెరో వాహనం ఢీకొంది. స్థానిక పోలీసుటు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ముందు వెళ్తున్న లారీ మరో లారీ వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటన శింగరాయకొండలోని లారీ యూనియన్ ఆఫీస్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కలకత్తా నుంచి కూరగాయల లోడుతో బెంగళూరు వెళ్తున్న ఐచర్ లారీ ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. దీంతో లారీ ముందు భాగం బాగా దెబ్బతింది. డ్రైవర్ దావూద్ లారీ క్యాబిన్‌లో ఇర్కుపోయాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు, హైవే పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్యాబిన్‌లో ఇరుక్కు పోయిన డ్రైవర్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ప్రయోజనం లేకుండా పోయింది. చివరికి హైవే పోలీసులు జెసిబిని తీసుకొచ్చి క్యాబిన్ ఓపెన్ చేసి ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీసి హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. డ్రైవర్ దావూద్ పరిస్థితి తీవ్ర విషయమయంగా ఉన్నట్లు తెలిసింది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా హాలులో ఘర్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమా థియేటర్‌లో శుక్రవారం దేవర సినిమా బెనిఫిట్ షోను ప్రదర్శించారు. ప్రేక్షకులు భారీగా రావడంతో గాయత్రి సినిమా హాలులోనూ సినిమాను ప్రదర్శించారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమా హాలులో దేరవ సినిమా చూసే క్రమంలో ఎన్‌టిఆర్ అభిమానుల మధ్య గొడవ చోటు చేసుకుంది. ఒకరిని ఒకరు నెట్టుకున్నారు. ఈ క్రమంలో డాల్డా శ్రీను అనే యువకుడి తలపై బీరు సీసాతో కొట్టారు. దీంతో శ్రీను తల పగిలింది. నాలుగు కుట్లు పడ్డాయి. విషయం పోలీసులకు తెలియడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సినిమా హాలు వద్ద పహారా కాశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి
ఎంఇఒ ఆంజనేయులు

ప్రజాశక్తి- యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని నలందా ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. చేతులు శుభ్రతపై అవగాహన కల్పించారు. భోజనానికి ముందు, తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మానహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నలంద ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పద్మజా ఓబులరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

కార్మికులు ఐక్యంగా పోరాటాల్లోకి రావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సిఐటియు మండల మహాసభలో ఆయన మాట్లాడారు. దేశంలో కార్మికవర్గ సమస్యలపై సిఐటియు అనేక చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయని అన్నారు. ఎవరి సమస్యలు వాళ్లని కాకుండా ఉమ్మడిగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని అన్నారు. సిఐటియు దేశవ్యాప్తం ఉద్యమంలో భాగంగా మండలంలో అన్ని రంగాల కార్మికులతో సిఐటియు కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేశామని అన్నారు. రాబోయే కాలంలో స్థానికంగా ఉన్న రొయ్యల తొడాలు తీసే మహిళా కార్మికులు, ఇతర అసంఘటిత ముఠాకార్మికుల సమస్యలపై సిఐటియు పోరాటాలు చేస్తుందని అన్నారు. 14మందితో సిఐటియు మండల నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. కన్వీనర్ వై మేరీమణి, కో కన్వీనర్ సిహెచ్ ప్రహ్లాదుడు, సభ్యులు ఉష, రాజేశ్వరి, రత్నబాబు, వరలక్ష్మి, శ్రీరాములు సుబ్బారావు ఎన్నికయ్యారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ శివశంకర్, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

29న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని స్వర్ణ గ్రామంలో గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 29న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు ఏలూరి సాంబ శివరావు తెలిపారు. 29న ఆదివారం ఉదయం 8నుండి మధ్యాహ్నం 3వరకు ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రమేష్ హాస్పిటల్ సహకారంతో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఉచిత మెగా వైద్య శిబిరాలు, సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రమేష్ హాస్పటల్ సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. బర్డ్ హాస్పిటల్ మాజీ సంచాలకులు డాక్టర్ గుడారు జగదీష్, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ నెలకుదిటి అనిత, గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎల్ రామారావు, మెదడు, నరముల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కర్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ బడిపాటి రాజు, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణురాలు డాక్టర్ శుభ కట్టా పాల్గొంటారని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే రోగులు పాత రిపోర్టులు తీసుకురావాలని సూచించారు. వివరాల కోసం 9170366 66706, 89778 99999 నంబర్లో సంప్రదించాలని కోరారు.

ఏలూరి సాంబశివరావు

సమావేశంలో మాట్లాడుతున్న జాషువా సంఘం నాయకులు

29న జాషువా జయంతి

ప్రజాశక్తి - రేపల్లె

తెలుగు పద్యాన్ని తేనెలో ముంచి అందించిన అమరకవి గుర్రం జాషువ 129వ జయంతి వేడుకలు పట్టణంలోని శ్రీ విశాఖ జూనియర్ కాలేజి ఆవరణలో శనివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చందోలు దేవదాస్, జాలకంటి బుజ్జిబాబు తెలిపారు. జాషువా జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. పద్యాన్ని ఆయుధంగా మలచి కుల రక్కసిని నేలను కూల్చిన కవితా యోధుడు గుర్రం జాషువ అని కొనియాడారు. 1895 సెప్టెంబర్ 28న వినుకొండలో లింగమాంబ, వీరయ్య దంపతులకు జాషువ జన్మించాడని చెప్పారు. చిన్నతనం నుండి అంటరాని తనపు అమానుష నిప్పుల కొలిమిలో నిలబడే చదువు కొనసాగించారని అన్నారు. పద్య సాహిత్యంపై మక్కువతో సంస్కృత, తెలుగు కావ్యాలు చదివి కలం పట్టారని తెలిపారు. జషువ పద్య రచనలో దిట్టని అన్నారు. ఆయన రచనలు గబ్బిలం, పిరదౌశి, కాందిశీకులు, ముంతాజ్మహల్, క్రీస్తు చరిత్ర ఇంకా ఎన్నో ఖండ కావ్యాలు వీరికి సన్నాన సత్కారాలు అందించాయని వివరించారు. కవి కోకిల, కవి విశారద, కవి సింహ, కవి దిగ్గజ, మధుర శ్రీనాథ్, కవి సామ్రాట్, నవయుగ కవి చక్రవర్తి, కళాప్రపూర్ణ, పద్మభూషణ్ ఇలాంటి ఎన్నో బిరుదులు పురస్కారాలు అందుకున్న మహా కవి జాషువా అన్నారు. ఆ మహాకవిని స్మరించుకుంటూ రచయితలు, వివిధ రంగాల్లో సేవలందించిన వారికి ఘన సత్కారం చేస్తున్నట్లు తెలిపారు.

సబ్‌రిజిస్ట్రార్‌గా నవకుమార్

ప్రజాశక్తి - అద్దంకి

అద్దంకి సబ్ రిజిస్ట్రార్‌గా నవ కుమార్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన దుగ్గిరాల నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన అబ్దుల్ రెహమాన్ చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ రిజిస్ట్రార్ నవ కుమార్ ముందుగా సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కార్యాలయానికి చేరుకున్నారు.

చేనేత మగ్గాల నష్టం పరిశీలన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా చేనేత కార్మికుల మగ్గం గుంటలోకి నీరు చేరి కార్మికులు ఉపాధి కోల్పోయిన దృష్ట్యా చేనేత జౌళి శాఖ అధికారులు నష్టం వివరాలు నమోదు చేసేందుకు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని ఐలవరం గ్రామంలో వర్షాలకు మగ్గం గుంటలో నీరు చేరి ఉపాధి కోల్పోయిన కార్మికుల వివరాలను చేనేత జౌళి శాఖ డిఒ పడమట వెంకటరావు, విఆర్ఒ గ్రేసమ్మ పరిశీలించి నమోదు చేశారు. ఈ సందర్భంగా డిఒ వెంకటరావు మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా కార్మికులు గత వారం రోజులుగా ఉపాధిని కోల్పోయినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ప్రస్తుతం ఐలవరంలో నీరు చేరిన మగ్గం గుంటలను, వర్షానికి మగ్గంపై ఉన్న పడుగులు తడిసి ఉండటాన్ని పరిశీలించామని అన్నారు. ఈ మేరకు గ్రామంలో తిరిగి వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఇదే తరహాలో మిగిలిన చేనేత గ్రామాల్లో కూడా నమోదు చేస్తామని తెలిపారు. నమోదు చేసిన అనంతరం ప్రభుత్వానికి కార్మికుల జీవన భృతికి సిఫారసు చేయనున్నట్లు తెలిపారు.

మగ్గం గుంటల్లో నీటిని పరిశీలిస్తున్న డిఒ వెంకటరావు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న చేనేత కార్మిక నాయకులు

3న చేనేత సదస్సు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అక్టోబర్ 3న భట్టిప్రోలులో జరిగే చేనేత సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం నాయకులు కరపత్రాలు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ క్రామ్డ్ దివి లీలాంబరవ సెంటర్ నందు గల క్రామ్డ్ బట్టు వీరనారాయణమూర్తి హాలులో చేనేతకు శాశ్వత రక్షణ కల్పించాలనే అంశంపై సదస్సు జరుగుతుందని తెలిపారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు జివి నాగేశ్వరరావు, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ పి కొండయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె శివదుర్గారావు, చేనేత కార్మిక సంఘం జిల్లా సమితి నాయకులు గొట్టుముక్కల బాలాజీ, జడ్పిటిసి తిరివీధుల ఉదయభాస్కర్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు దీపాల సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ దేవస్థాన ఇఒగా తిమ్మనాయుడు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సహాయ కమిషనర్, కార్య నిర్వాహణ అధికారిగా ఎం తిమ్మనాయుడు స్వామివారికి పూజలు చేసిన అనంతరం కొత్తగా నిర్మాణం చేసిన పరిపాలనా భవనంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో పది నెలల పాటు బాధ్యతలు నిర్వహించానని, ఆ అనుభవంతో దేవస్థానం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. దేవస్థానం రాతి ముఖ మండప నిర్మాణం పనులు గత మూడేళ్ల నుండి జరుగుతున్నాయని అన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి నిర్మాణ పనులు పూర్తిచేసి స్వామివారి నిజరూప దర్శనం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం దేవస్థానం ఉద్యోగులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సుబ్రద్రకు సీమా బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఇఒ తిమ్మనాయుడు

మాట్లాడుతున్న ఎంఇఒ బి సుధాకరరావు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక విద్యా శాఖ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ఎంఇఒ బి సుధాకర్ మాట్లాడుతూ మన బడి మన భవిష్యత్ కార్యక్రమంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద హెచ్చికల బోర్డులు ఏర్పాటు చేసి ఆ ప్రాంతానికి విద్యార్థులు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. అన్ని పాఠశాలల్లో సోమవారం 30న రెండవ సెమిస్టరు పుస్తకాలు విద్యార్థులకు అందచేయాలని అన్నారు. ఇన్వాలిడ్ డేటాను వెరిఫై చేసుకొని ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలన్నారు. స్కూల్ ప్రొఫైల్ అప్డేట్‌గా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎఇ రామాంజనేయులు, ఎంఇఒ గంగాధరరావు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒలు

వేటపాలెం ఎంపిడిఒ రాజేష్‌ను సత్కరిస్తున్న కార్యదర్శులు

ప్రజాశక్తి - వేటపాలెం

నూతన ఎంపిడిఒగా ఎం రాజేష్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి ఉద్యోగుల సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఏ లాంటి సమస్యలున్నా ప్రజలు నేరుగా తనను సంప్రదించవచ్చని అన్నారు. ముందుగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. కొత్తపేట, దేశాయిపేట, రామన్నపేట, వేటపాలెం, పుల్లరిపాలెం పంచాయతీల కార్యదర్శులు బడుగు రమేష్ బాబు, మండలపు శ్రీనివాసరావు, బాలిగ సురేంద్ర, శవనం రాజశేఖరరెడ్డి, ఎం ప్రసాద్ నూతన ఎంపిడిఒను దృశ్యాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కొల్లూరు : ఎంపిడిఒగా ఎన్ నరసింహారావు ఉద్యోగ బాధ్యతలు శుక్రవారం తీసుకున్నారు. ఆయన పెదకూరపాడు నుండి కొల్లూరుకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఐ సత్యనారాయణరావు పిట్ల వారిపాలెం బదిలీపై వెళ్లారు.

ఎన్ నరసింహారావు

సంతమాగులూరు : నూతన ఎంపిడిఒగా జివికెఎన్‌వి జ్యోతిర్మయి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా గణపవరం నుండి బదిలీపై వచ్చారు. ఆయన 2009లో 3నెలలు సంతమాగులూరు ఎంపిడిఒగా పని చేశారు. ఇప్పటి వరకు ఎంపిడిఒగా పని చేసిన జి లక్ష్మీదేవి నాగులుప్పలపాడుకు బదిలీ అయ్యారు. నూతన ఎంపిడిఒకు సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

కె జ్యోతిర్మయి



వరద బాధితుల కోసం సాయం అందజేస్తున్న వర్మ

సిఎం చంద్రబాబుతో నరేంద్రవర్మ భేటీ

వరద బాధితుల కోసం రూ.30 లక్షలు అందజేత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల నియోజకవర్గంలో పలు సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో సచివాలయంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బాపట్ల నియోజకవర్గం తరపున వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గ ప్రజలు అందజేసిన 30 లక్షలా 681 రూపాయలను చంద్రబాబుకు అందచేశారు. బాపట్ల సూర్యలంక తీరాన్ని పర్యాటక రంగం కేంద్రంగా అభివద్ధి చేయడానికి తగిన సహాయసహకారాలు అందించాలని కోరారు. బాపట్ల పట్టణ మంచినీటి చెరువు విస్తరణ కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ముఖ్యమంత్రిని కోరారు.

ఓఎంసి ఎంఈగా చంద్రయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు కార్పొరేషన్ ఇంజినీర్‌గా ఎన్.చంద్రయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంజినీర్‌గా పనిచేస్తున్న రహంత్ జానీని ప్రభుత్వం ఇటీవల నెల్లూరు కార్పొరేషన్‌కు బదిలీ చేసింది. ఆయన స్థానంగా నెల్లూరు కార్పొరేషన్‌లో ఇంజినీర్‌గా ఉన్న చంద్రయ్యను ఒంగోలు కార్పొరేషన్ ఇంజినీర్‌గా నియమించింది. దీంతో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ కె వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు.

మేస్త్రీలుగానే కొనసాగించాలి

ఓఎంసి కమిషనర్‌కు సిఐటియు నేతల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థలో మేస్త్రీ పని చేసేవారిని మేస్త్రీలుగానే కొనసాగించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు శుక్రవారం కమిషనర్ కె వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో కొంతమంది పారిశుధ్య కార్మికులు గత 15 సంవత్సరాలుగా మేస్త్రీలుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారిని ఇప్పుడు మేస్త్రీ పనులు కాకుండా పారిశుధ్య కార్మికుల్లా పనిచేయాలని చెప్పడం భావ్యం కాదన్నారు. మేస్త్రీలను మేస్త్రీలుగానే కొనసాగించాలని కోరారు. ఫీల్డ్‌లో పనిచేయకుండా మస్టర్ వేయించుకొని వైట్‌కాలర్స్‌గా ఉన్న వారిని పారిశుధ్య పనుల్లోకి తీసుకోవాలని కోరారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నేతలు

డివిజన్‌లలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు మధ్య సమన్వయ కర్తలుగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న మేస్త్రీలను ఆ బాధ్యతలు కాదని, పారిశుధ్య పనులు చేయాలని చెప్పడం సరైన విధానం కాదన్నారు. కమిషనర్ పునరాలోచన చేసి మేస్త్రీలను మేస్త్రీలుగానే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, నగర గౌరవ అధ్యక్షులు టి మహేష్, యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు తేళ్ల విజయ, గెడ్డం నరసింహ, కార్మికులు కందుల ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, విజయ్, జగదీష్, రమేష్, చిన్న, గణేష్, వెంకట్రావు, సీతారామయ్య, మనోహర్ పాల్గొన్నారు.

దత్తాత్రేయ కాలనీలో

సమస్యల పరిష్కారానికి కృషి: కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక 16వ డివిజన్ పరిధిలోని దత్రాత్రేయ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఆ కాలనీలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. కాలనీలో నివాసితులకు ఇంటిపన్నులు వేయాలని, తాగునీటి పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని, బత్తులవారికుంటను మంచినీటి చెరువుగా అభివృద్ధి చేయాలని స్థానికులు కమిషనర్‌ను కోరారు. ఈ విషయాలపై స్పందించిన కమిషనర్ బత్తులవారికుంటలో నివాసాలన్నీ డికె పట్టాలై ఉన్నందున ఆ ప్రాంతాన్ని ప్రస్తావిస్తూ పన్ను రశీదులు ఇస్తామని చెప్పారు. ఇంటి ఓనర్ పేరు మీద పన్ను వేయడం చట్టపరంగా సాధ్యం కాదన్నారు. తాగునీటి పైప్‌లైన్లు ఏర్పాటుకు సంబంధించి రాంనగర్ 8వలైన్ నుంచి రైలుపట్టాల కిందిగా పైప్‌లైన్ ఏర్పాటు

దత్తాత్రేయ కాలనీలో పర్యటిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

చేయాల్సి ఉందన్నారు. ఇందుకుగానూ రైల్వేశాఖకు రూ.33 లక్షలు డబ్బులు కూడా చెల్లించామని తెలిపారు. సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. బత్తులవారికుంట అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా సుమారు రూ.4 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడుదలైందన్నారు. త్వరలోనే ఆపనులు కూడా చేపడతామని చెప్పారు. తరువాత కమిషనర్ మాతాశిశు వైద్యశాల, చర్చి, శివాలయం సెంటర్‌లలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్య, తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పోటీలకు ఎంపికైన విద్యార్థులు

యర్రగొండ పాలెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో 31 మంది విద్యార్థులు అండర్ 14, 17లలో ఎంపికైనట్లు పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌వి నారాయణరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పి రామానాయక్, హెచ్ రామానాయక్ తెలిపారు. శుక్రవారం ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ షాట్‌పుట్ నందు షేక్ అర్ఫద్‌బాషా, హై జంప్ నందు యు మౌర్య సిద్దు, మూడు వేలు మీటర్లు పరుగు పందెంలో శివలక్ష్మి, లక్ష్మీదేవి, 600 మీటర్లు పరుగు పందెంలో ఎన్ నరసింహ, త్రిపుల్ జంప్ నందు స్వాతి, 200 మీటర్ల పరుగు పందెంలో కరుణాకర్, రాహుల్, స్వాతి, దావన్య, శివలక్ష్మి. వాలీబాల్ పోటీలలో షేక్ అర్ఫత్, అబ్దుల్ కఫీల్, సిద్దు, శిల్మారెడ్డి, షేక్ ఖాసింవలి, రాజేశ్వరి, షహిరిన్, తేజశ్వరరెడ్డి, శివకాశి, మహేష్‌బాబు ఎంపికయ్యారు. చదరంగంలో షేక్ ఆరీఫ్ బేగ్, యోగా నందు వీరాంజనేయులు, శ్రీను, రాబిన్‌థెరిస్సా, క్రిష్ణవేణిబాయి, క్రాంతి ప్రసన్న, షటిల్ బ్యాట్ మెంటన్‌లో కౌశల్య, స్వాతి, కపిల్ ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి, ఉపాధ్యాయులు విజయ మాణిక్యం, అనుసూయాదేవి, కిరణ్ కుమార్, పోలయ్య, మీటే నాయక్, వెంకట శివ కుమారి, చంద్రమౌళి, శిరీష, ఆంజనేయులు, ఆవులయ్య, మారుతీరెడ్డి, లక్ష్మి నారాయణ, మహేశ్వరరెడ్డి, ప్రేమ్‌చంద్, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద ఖైదీలకు సాయం అందించండి

జైలు అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బెయిల్ వచ్చినా ష్యూరిటీ లేక ఇబ్బంది పడుతున్న పేద ఖైదీలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. జిల్లా జైలులోని ఖైదీలు, వారి కేసుల స్థితిగతులు, బెయిల్ వంటి అంశాలపై ఆమె సమీక్షించారు. కమిటీ కన్వీనర్, జిల్లా జైలు సూపరింటెండెంట్ పి.వరుణ్ రెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం 210 మంది ఖైదీలు ఉన్నారని, 198 మంది విచారణ ఖైదీలు ఉన్నారని కలెక్టర్‌కు వివరించారు. వివిధ కేసులలో బెయిల్ మంజూరు అయినా దానికి తగిన ష్యూరిటీ లభించక ముగ్గురు పేద ఖైదీలు జైలులోనే ఉంటున్నారని వరుణ్‌రెడ్డి

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ నిజంగా వారు పేదలో, కాదో విచారణ చేయాలని జిల్లా ప్రొబేషన్ అధికారిని ఆదేశించారు. నిజంగా పేదలైతే వారు బెయిల్ ద్వారా విడుదల అయ్యేలా అవసరమైన సహాయం ప్రభుత్వం తరపున అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.దీనా, జిల్లా ప్రొబేషన్ అధికారి పి.బాల ప్రభాకర్, పోలీసు శాఖ తరపున ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణ, జిల్లా జైలర్ వి.రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాలినేనికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మలగా రమేష్

బాలినేనిని కలిసిన కార్పొరేటర్ రమేష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ శుక్రవారం బాలినేని నివాసంలో కలిశారు. బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన నేపథ్యంలో మలగా రమేష్ తన అనుచరులు సుమారు 200 మందితో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తన అనుచరులను బాలినేని శ్రీనివాసరెడ్డికి పరిచయం చేశారు. అందరం కలిసికట్టుగా జనసేన పార్టీ అభివృద్ధికి పనిచేద్దామని బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మలగా రమేష్‌కు తెలిపారు.

– జనసేనలో చేరిన రవిప్రియ షాపింగ్ మాల్ అధినేత కంది రవిశంకర్‌ను కూడా కార్పొరేటర్ మలగా రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి..పుష్పగుచ్ఛం అందజేశారు.

హరిబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏఈలు

ఈఈగా హరిబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ శాఖ ఒంగోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా మాకినేని హరిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈఈగా ఉన్న పాలగిరి శ్రీనివాసులు బదిలీపై దర్శికి వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన హరిబాబుకు ఏడీఈ పాండురంగారావు, ఏఈలు శివప్రసాద్, సంతోష్, కాంట్రాక్టర్లు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యం యాగ్నిక్ ఆధ్వర్యంలో చిన్న దోర్నాల యంపియూపి పాఠశాల నందు శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. చిరు వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య విద్యను బోధించారు. కార్యక్రమంలో చింతల సిహెచ్‌ఓ పి మంత్రు నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం శ్రీనివాసులు, పాఠశాల విద్య కమిటి చైర్మన్ యక్కలి సుబ్బారావు పాల్గొన్నారు.

రూ.లక్ష నగదు అందజేస్తున్న దృశ్యం

వరద బాధితుల కోసం రూ.లక్ష సాయం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

విజయవాడలో వరదల ఉధృతికి తీవ్రంగా నష్టపోయిన బాధితుల సహాయార్థం మండలంలోని డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షను పోగు చేశారు. ఈ మొత్తాన్నీ వరద బాధితులకు అందించాలని శుక్రవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమం ఆయన క్యాంపు కార్యాలయంలో జరగగా మండలంలోని డీలర్లు పాల్గొన్నారు.

విలపిస్తున్న మార్కు బంధువులు, మార్కు ఫైల్ ఫోటో

మిన్నంటిన రోదనలు

ప్రజాశక్తి - పంగులూరు

అత్తమ్మను హాస్పిటల్లో చూపించుకుని వెంటనే తిరిగి వస్తామని వెళ్లావు. ఇలా శవంలా వస్తావని అనుకోలేదు నాయనా అంటూ రోడ్డు ప్రమాదంలో మరణించిన కురుగంటి మార్క్ తాతయ్య నల్లయ్య, నాయనమ్మ వెంకాయమ్మ విలపించడం అక్కడ చేరిన వారికి కంటతడి పెట్టించింది. మనవడి కోసం ఆ వృద్ధ దంపతులు బోరున విలపిస్తుంటే ఆ కాలనీ వాసులంతా తల్లడిపోతున్నారు. బుధవారం రాత్రి ఎన్టీఆర్ జిల్లా గన్నవరం దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించిన మండలంలోని కల్లంవారిపాలెంకు చెందిన కురుగంటి మార్కు, కొండమూరు గ్రామానికి చెందిన పోలిపోగు మేరెమ్మ, కోటపాడు గ్రామానికి చెందిన పల్లెపోగు ప్రేమమ్మ మృతదేహాలు గురువారం రాత్రికి వారి స్వగ్రామాలకు చేరాయి. మూడు గ్రామాల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. కల్లంవారిపాలెంలోని కురుగంటి మార్కు ఇంటి దగ్గర బంధువుల ఆక్రందనలు కలచి వేశాయి. పది రోజుల క్రితమే కుమారుడి మొదటి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నాడని, బంధువులందరిని పిలిచి భోజనాలు పెట్టాడనే ఆ విషయాలు గుర్తు చేసుకుని ఏడుస్తున్నారు. మా అమ్మను కాపాడుబోయి నీవు కూడా వెళ్లిపోయావా, మేం ఎలా బ్రతకాలని మార్కు భార్య సుకన్య గుండెలవిసెలా ఏడుస్తుంది. ఒకవైపు తల్లిని మరోవైపు భర్తను కోల్పోయి తండ్రికి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో ఉండగా సుకన్య బాధ వర్ణనాతీతంగా ఉంది. కుమారుడు చనిపోయిన బాధతో మార్కు తండ్రి ఏలేసు ఎవరితోనూ మాట్లాడకుండా ఒకవైపు కూర్చుండిపోయాడు. కోటపాడు గ్రామంలో ప్రేమమ్మ మృతదేహం దగ్గర, కొండమూరు గ్రామంలో మేరెమ్మ మృతదేహం దగ్గర బంధువులు బోరున విలపిస్తున్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మేఘన (12)

తీవ్ర అనారోగ్యంతో పాఠశాల విద్యార్థిని మృతి చెందిన ఘటన మండలంలోని ఇసుక దర్శి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఇసుకదర్శి గ్రామ సమీపంలోని పాండు రంగ స్వామి ఆలయం వద్ద నివసించే ముట్లూరి సాంబశివ రావు కుమార్తె మేఘన (12) స్థానిక జడ్పీ హై స్కూల్లో 6వ తరగతి చదువుతుంది. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆమెకు స్థానిక అర్ఎంపి వైద్యుడి వద్ద చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం జ్వరం తీవ్రంగా రావడంతో మార్టూరు గన్నవరం రోడ్డులోని చిన్న పిల్లల అర్ఎంపి వైద్యుడి వద్ద చికిత్స చేయించి తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. గురువారం అర్ధరాత్రి పరిస్థితి విషమించి మేఘన మృతి చెందింది. చిన్నారి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అప్రమ త్తమైన ద్రోణాదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దియ్యన దివ్యలహరి, సూపెర్వైజర్ ఆంజనేయరావు సిబ్బందితో కలిసి ఇసుక దర్శి గ్రామంలోని మేఘన ఇంటిని పరిశీలించారు. తమ పాఠశాల్లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందడంతో పాఠశాలకు సెలవు ప్రకటించిన హెచ్ఎం ఎం శైలజలక్ష్మి, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

సమాచార హక్కు చట్టంపై సదస్సు

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో శనివారం 2005 సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎఒ అంజిరెడ్డి తెలిపారు. సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ ఉత్తర్వులు మేరకు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజలు హాజరు కావాలని కోరారు.

ఎయిడ్స్ నివారణ పట్ల అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, నియంత్రణ సంస్థ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో పట్టణంలోని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల్లో, రాయల్ జూనియర్ కాలేజీలో మద్యం, మాదకద్రవ్యాల వలన కలుగు నష్టాలు, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, జాతీయ టోల్ ఫ్రీ 1097 మీకు తెలుసా, ఐఇసి అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. మేదరమెట్ల ఎఎస్ఐ ఎస్డి సైదయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజ సేవకు ఉపయోగపడే వారిగా ఎదగాలని అన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధులు, రుగ్మతలను నిర్మూలించాలంటే వాటిపట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మీ ప్రాంతంలో ప్రజలకు వీటిపై అవగాహన కలిగించాలని చెప్పారు. పిహెచ్సి ఐసిటిసి కౌన్సిలర్ జి రమేష్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపకూడదని అన్నారు. వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు, మందులు పంపిణీ చేస్తుందని తెలిపారు. వారికి వివిధ రకాల ప్రభుత్వ పథకాలు చేరువ చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఏడాదిలో రెండుసార్లు రక్త పరీక్షలు చేసుకోవటం మంచిదని చెప్పారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు సిడి ఫోర్ వంటి రక్త పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని తగిన మందులు, పౌష్టికాహారం తీసుకుంటే ఎటువంటి ప్రాణాపాయం ఉండదని చెప్పారు. రాష్ట్రంలో నాలుగు లక్షలకు పైగా హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులు ఉన్నారని అన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లో ఒక హెచ్ఐవి కేసు కూడా నమోదు కాకుండా ప్రజలంతా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రాయల్ జూనియర్ కాలేజిలో మీకు తెలుసా, ఐఇసి, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ కొంత మంది యువత చిన్న వయసులోనే మద్యం, మాదక ద్రవ్యాలకు బానిసలై ఆ మత్తులో విచక్షణ కోల్పోయి విచ్చలవిడి శృంగారానికి పాల్పడి హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి, సుఖ వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. యువత మంచిగా చదువుకుని దేశానికి, గ్రామానికి ఉపయోగపడేలా ఎదగాలని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో హెచ్ఎం శ్రీ నివాసరావు, రాయల్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ పి శ్రీనివాసరావు, ఎస్ శ్రీనివాసరావు, అద్దంకి ఓఆర్డబ్ల్యు వి కరుణ, టి శ్రావణి, మల్లేశ్వరి, శివ పార్వతి పాల్గొన్నారు.

టోల్‌ఫ్రీ నెంబర్ 1097ను ప్రదర్శిస్తున్న దృశ్యం

పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యం

ప్రజాశక్తి - యద్దనపూడి

యద్దనపూడి గ్రామ చాకలి బజారులోని అంగన్‌వాడీ కేంద్రం నందు పౌష్టికాహారంపై శుక్రవారం అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషక విలువలు ఆహార పదార్థాలు తీసుకోవాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో యద్దనపూడి క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

అద్దంకి : పోషకాహార మహెూత్సవంలో భాగంగా మండలంలోని కలవకూరు సెక్టార్ పరిధిలోని వెంపరాల గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, బిడ్డ తల్లులు, అంగనవాడి కార్యకర్తలకు పౌష్టికాహారంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెక్టార్ సిడిపిఒ కృష్ణ కుమారి మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలకు మంచి పౌష్టికాహారం అందించినప్పుడే రక్తహీనతతోపాటుగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని అన్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, బాలామృతం, బాల సంజీవని కిట్లపై అవగాహన కల్పించారు. వీటిలో ఉండే పోషక విలువలను వివరించారు. రక్తహీనత రాకుండా తీసుకునే ఆహారంపై అవగా హన కల్పించారు. తక్కువ ఖర్చుతో పోషక పదార్థాలు తయారుచేసే విధానం తల్లులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ గంగాధర్, సూపర్వైజర్ బి ఇందిరమ్మ పాల్గొన్నారు.

అద్దంకిలో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పౌష్టికాహారం ప్రదర్శిస్తున్న యద్దనపూడి అంగనవాడీలు

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పంగులూరు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యంను కాపాడుకోవచ్చని మండలంలోని చందలూరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం మానవహారం ఏర్పాటు చేశారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కమ్యూనిటీకి చెందిన వ్యక్తులు చేతులు కలిపి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిశుభ్రతపై విద్యార్థులతో ప్రమాణం చేయించారు.

అద్దంకి : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో చేతులు పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి, పరిశుభ్రత పట్ల నిబద్ధత ప్రదర్శించడానికి మానవ గొలుసు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. హెచ్ఎం ఎ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు చిరంజీవి, సిఆర్పి రమేష్, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

చందలూరు హైస్కూల్లో విద్యార్థుల మానవహారం

మానవ హారం నిర్వహిస్తున్న విద్యార్థులు

వెలుగు ఎపిఎంగా హనుమంతరావు

ప్రజాశక్తి - సంతమాగులూరు

వెలుగు ఎపిఎంగా టి హనుమంతరావు స్థానిక మహిళా సమైక్య కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నాగులుప్పలపాడు మండల వెలుగు ఎపిఎంగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఎపిఎంగా పని చేసిన దుడ్డు మస్తానరావు నిజాంపట్నం బదిలీపై వెళ్లారు. హనుమంతరావు 2017 నుండి 2019 వరకు సంతమాగులూరు ఎపిఎంగా పనిచేశారు. ఆయనకు మహిళా సమాఖ్య సిబ్బంది, సీసీలు స్వాగతం పలికారు.

ఎపిఎం టి హనుమంతరావు

మాట్లాడుతున్న ఎడిఎ మోహనరావు

అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పర్చూరు

ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎడిఎ మోహనరావు డీలర్లను హెచ్చరించారు. అధిక ధరలు వసూలు చేసే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో సబ్ డివిజన్ పరిధిలోని ఎరువులు, పురుగు మందుల డీలర్లతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై అవగాహన కల్పించారు. మందులను విక్రయించేటప్పుడు ప్రతి రైతుకి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని తెలిపారు. ఎరువుల రేట్లను నోటీస్ బోర్డుపై తప్పనిసరిగా ఉంచాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై 6ఎ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఒలు వేణు, ఆదినారాయణ, సుధీర్ బాబు, మెరిమ్మ, డీలర్లు పాల్గొన్నారు.

ఇరుగు పొరుగు కథను ప్రదర్శిస్తున్న చిన్నారులు

అలరించిన చిన్నారుల ప్రతిభ

ప్రజాశక్తి - అద్దంకి

ప్రముఖ తెలుగు కవులు గురజాడ అప్పారావు, గుర్రం జాషువ జయంతి సందర్భంగా ఈనెల 21 నుండి 27వరకు పాఠశాలల్లో జరుపుతున్న భాషా వారోత్సవాల్లో భాగంగా అద్దంకికి చెందిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగిని, ప్రముఖ రచయిత్రి పాలపర్తి జ్యోతిష్మతి రచించిన సుబ్బలక్ష్మి కథల సంపుటిలోని 'ఇరుగు పొరుగు' కథను స్థానిక ఎన్టీఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కథా రూపంలో ప్రదర్శించి అలరించారు. తెలుగు బాషాభివృద్ధికి తెలుగు కవులు చేసిన కృషిని వివరించారు. జాషువ రచనలు సమాజంలో అంటరానితనంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కోట అంజమ్మ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ సంరక్షణ కోసం ఉద్యమం

- నదీగర్భంలో ఇసుక అక్రమ తవ్వకాలు
- ఇసుక తవ్వకాలతో చీలిపోయిన నదీగర్భం
- భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులు

ప్రజాశక్తి - అద్దంకి

దశాబ్దాల తరబడి గుండ్లకమ్మ రక్షణకై ప్రజా సంఘాలు పోరుబాట పట్టాయి. గుండ్లకమ్మ రక్షణకు చర్యలు తీసుకోవాలని వందల అర్జీలు ఇచ్చారు. అయినప్పటికీ సంబంధిత అధికారుల్లో ఎలాంటి స్పందన లేదు. కాలుష్య నియంత్రణ మండలి, రివర్ కన్సర్వేషన్ కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సుమారు ఆరు నెలల క్రితం స్థానిక అద్దంకి కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ నందు పిర్యాదు చేసినట్లు పట్టణ అభివృద్ధి కమిటీ నాయకులు మన్నం త్రిమూర్తులు పేర్కొన్నారు. ఇందులో సంబంధిత అధికారులను పార్టీగా చేర్చినట్లు తెలిపారు.. లీగల్ సెల్ పిల్ శనివారం వాయిదా ఉన్నది.

జీవనది గుండ్లకమ్మ నల్లమల అటవీ ప్రాంతం గుండా గుండ్లబ్రహ్మేశ్వరం దగ్గర నుండి ఎత్తైన కొండ ప్రదేశం ద్వారా నెమలిగుండం దగ్గర భూమి మీదకు వచ్చి సుమారుగా నాలుగు జిల్లాలను కలుపుతూ 260 కిలోమీటర్ల ప్రవహించి కొత్తపట్నం, గూండాయపాలెం దగ్గర తూర్పున బంగాళాఖాతంలో కలుస్తున్నది. గుండ్లకమ్మ నదిలో నాడు ఉదయాన్నే స్నానాలు చేసేవారు. చలమలో మంచినీరు తాగేవారు. తోడుకొని వెళ్లేవారు. పచ్చని ప్రకృతిలో పక్షులు అరుపులు నీటి అడుగు భాగాల గవ్వలు కనపడే విధంగా నడుములోతు నీళ్లు, స్వచ్ఛమైన నీరు నేడు కనిపించే దాఖలాలు లేవు. గుండ్లకమ్మలో ఇష్టారీతిన భూములు ఆక్రమణలు, మందు సంచులు శు

గుండ్లకమ్మ నది

భ్రం చేయడం ద్వారా నదీ ప్రవాహ ప్రాంతా ప్రజలకు తీవ్ర ఆరోగ్య సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. గుండ్లకమ్మ నదిలోకి వెళ్లి రావాలంటే ముళ్ళ చెట్లు, మురుగు గుంటలు, మృత కళేబరాలు ప్రస్తుతం దర్శనం ఇస్తుంటాయి.

గుండ్లకమ్మ బ్రిడ్జి 1983లో నిర్మాణం చేశారు. అప్పటికే అద్దంకి కేంద్రంగా పరిసర గ్రామాల ప్రజలు అద్దంకిని కేంద్రంగా చేసుకొని రాకపోకలకు ఇబ్బంది లేకుండా రూ.కోట్ల ప్రజాధనంతో ఈ బ్రిడ్జి నిర్మాణం చేశారు. ఇసుక బకాసురులు బ్రిడ్జికి అతి సమీపంలో ఇసుకను తరలిస్తున్నప్పటికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేయడం తప్ప ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. నది ప్రవాహ ప్రాంతాలను ఇసుక అక్రమార్కులు ఇష్టారీతిన విచ్ఛిన్నం చేయడంతో విపత్తులు సంభవిస్తున్నాయి. పట్టణ, గ్రామాల్లో ప్రజలు భయపడే విధంగా ప్రకృతి తన పని తాను చేసుకుంటూ పోతుంది. దీని ద్వారా అమాయక ప్రజలు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఆస్తులు నీటిలో కలిసిపోతున్నాయి. ఈ విపత్తులన్నింటికీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. గుండ్లకమ్మను కాపాడు కొనుటలో స్థానిక అధికారులకు పొల్యూషన్ కంట్రోల్ అండ్ రివర్ కన్జర్వేషన్ కమిటీ, ప్రజా సంఘాలు తమ డిమాండ్లను ప్రతిపాదించారు. గుండ్లకమ్మ నదిలో చిల్ల చెట్లను తొలగించాలి. మృత కలేబరాలు, పట్టణంలో వ్యర్థ పదార్థాలను గుండ్లకమ్మలోకి రానివ్వకుండా చర్యలు తీసుకోవాలి. మండలంలో నదీ పరివాహక ప్రాంతానికి ఇరువైపులా పెద్ద రాళ్లతో హద్దులు నిర్ణయించాలి. ఇసుక మాఫియా, నది ఆక్రమణ దారులకు అడ్డుకట్ట వేసే విధంగా నదికి ఇరువైపులా పెద్ద ఎత్తున కరకట్ట ఏర్పాటు చేయాలి. ఎక్కడ పడితే అక్కడ ఇసుక అక్రమ తవ్వకందారులపై ఉక్కు పాదం మోపాలని, ఇరువైపులా కరకట్టలు మీద పర్యావరణ పరిరక్షణకు చెట్లను వృద్ధిగా పెంచాలి. అందుకు అవసరమైతే ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు తీసుకోవాలి. రూపురేఖలు కోల్పోతున్న గుండ్లకమ్మకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా న్యాయ పోరాటం చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు.

నాగార్జున వల్ల పార్టీకి నష్టం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జడ రవీంద్ర

వైసిపి జిల్లా అధ్యక్షులుగా మాజీ మంత్రి మెరుగు నాగార్జునను నియమించటం జిల్లాకు నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని వైసీపీ నాయకులు జడ రవీంద్ర ఆరోపించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకు ఆయువునందిస్తూ కుల, మతాలకు అతీతంగా, పార్టీలక తీతంగా సేవలందించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితుడనై గత సార్వత్రిక ఎన్నికల ముందు వైసిపి తీర్థం పుచ్చుకొని పార్టీకు తన శాయి శక్తులా కృషి చేశానని చెప్పుకునే మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అధికారంలో ఉన్నప్పుడు ఆయన చేసిన అక్రమాలు ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. ఇసుక దోపిడి, అక్రమాలకు పాల్పడి కోట్లు దనుకున్నారే తప్ప నియోజ వర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. అలాంటి వ్యక్తిని మళ్లీ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం వల్ల నష్టమే తప్ప పార్టీకి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. దీని దృష్ట్యా తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రెండు దశా బ్దాలుగా నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు, అణగారిన వర్గాలకు నాగార్జున చేసిందేమిలేదని అగ్రహారం వ్యక్తం చేశారు. నాగార్జున సొంత నియోజకవర్గం, సొంత గ్రామాని కి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అన్నారు. ఆటువంటి వ్యక్తికి జిల్లా అధ్యక్షత పదవి ఇవ్వడం హాస్యస్ప దంగా ఉందన్నారు. దీని వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో తెలియ లేధని అన్నారు. కాబట్టే వైసిపి నుండి బయటికి వెళ్ళిపోతు న్నట్లు ప్రకటించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కష్టపడే నాయకులను ఇకనైనా గుర్తించాలని కోరారు. 2029లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంతున్నట్లు తెలిపారు.

నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలు

ముఠా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

రాష్ట్రంలోని ముఠా కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ముఠా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాసి పైడయ్య కోరారు. ముఠా కార్మికుల కూలీ రెట్లు పెంచాలని కోరుతూ గోడౌన్ వద్ద శుక్రవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు సీపీఐ నాయకులు మేడ వెంకట్రావు మాట్లాడారు. నిత్యవసర ధరలు పెరుగుతున్న కానీ సివిల్ సప్లై కార్మికుల కూలి రేట్లు పెరగట్లేదని అన్నారు. కష్టాన్ని నమ్ముకుని ప్రభుత్వానికి సేవ చేస్తున్న హమాలిలపై ప్రభుత్వం చిన్న చూపు తగదని అన్నారు. గత ఏడాది డిసెంబరు నెలలో ఒప్పంద కాలపరిమితి ముగిసిందని తెలిపారు. గత ప్రభుత్వం నూతన కూలీ ఒప్పందం చేయలేదని అన్నారు. నూతన ప్రభుత్వం కూడా నేటి వరకు ఒప్పందం చేయలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎత్తుడు, దించుడు కూలీరెట్లు పెంచి ప్రభుత్వం వెంటనే జీఓ విడుదల చేయాలని కోరారు. ఈపాటికే మూడు రోజుల నుంచి నిరసన తెలియ జేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. హమాలీలకు అధికారులు మంచినీటి బిల్లులు కూడా పెట్టడం లేదని అన్నారు. నెలవారీ ఇవ్వాల్సిన పిఎఫ్ స్లిప్పులు సైతం ఇవ్వట్లేదని అన్నారు. నూతన అగ్రిమెంట్ చేయకపోవడం వలన రెక్కాడితే గాని డొక్కాడని కూలీలు చాలి చాలని జీతాలతో జీవితం గడుపుతున్నారని అన్నారు. నూతన ప్రభుత్వం షాపులు పెంచక పోగ తగ్గించారని అన్నారు. తగ్గించిన షాపులని యదావిధిగా కొనసాగించాలని కోరారు. కూలీలకు ప్రతి నెల 10వ తేదీకల్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. చీరాలలో సొంత గోడౌన్లు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హమాలీ కూలీలు శ్రీను, అప్పన్న, వెంకటరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

నియోజకవర్గ వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నియోజకవర్గం స్థాయి వాలీబాల్ పోటీలకు స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సి రామకోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వేమూరు మండలం లోని పెరవలి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జరిగిన పోటీల్లో అండర్ 17 బాలికల విభాగంలో విద్యార్థులు సుధా, శ్రీ షబీనా, రజియా, సిద్దికా, రఫత్, హరిత ఎంపికైనట్లు తెలిపారు. అండర్14 బాలికల విభాగంలో మునీరా, లక్ష్మీ, యాసీన, రహమత్ ఎంపికైనట్లు వివరించారు. అండర్ 14 బాలుర జట్టుకు పాగోలు వీర వెంకట చరణ్ ఎంపిక య్యారని అన్నారు. పాఠశాల నుండి 11మంది బాల బాలికలు నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడానికి శిక్షణ ఇచ్చిన పిఈటి మహమ్మద్ అనిల్ హక్కు, చేబ్రోలు శ్రీనివాసరావును, ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జునరావుతోపాటు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడాకారులుగా ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ అంతరాయం

రాత్రి సమయంలో విద్యుత్తు స్తంభంపై రిపేరు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించాల్సిన ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరంతరం సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. వారానికి ఒకసారి మండలంలో ఏదో ఒక గ్రామాన్ని ఎంచుకొని విద్యుత్ సిబ్బంది విద్యుత్ వైర్లకు చెట్లు తగలకుండా తొలగించేందుకు సమయాన్ని కేటాయిస్తూ ఉంటారు. కానీ ఈ విధానం మండలంలోని కోనేటిపురం గ్రామంలో మాత్రం జరగడం లేదు. ఈ గ్రామంలో జంపని వారిపాలెం గ్రామానికి వెళ్లే రహదారి మార్గంలో అధికార పార్టీకి చెందిన నాయకుని ఇంటి పక్కనున్న మునగ చెట్టు పూర్తిగా విద్యుత్ వైర్లను చుట్టుముట్టింది. దీని కారణంగా నిరంతరం వైర్లకు చెట్లు కొమ్మలు తగిలి విద్యుత్తు ట్రిప్ అవుతూ ఉంటుంది. అన్ని ప్రాంతాల్లో వైర్లకు తగిలే చెట్ల కొమ్మలను సైతం తొలగించే సిబ్బంది ఈ చెట్టును తొలగించేందుకు మాత్రం సాహసం చేయలేక పోతున్నారని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. మునగు చెట్టులో ఉన్న వైర్ల కారణంగా నిరంతరం విద్యుత్తు ట్రిప్ అవుతూ ఉంటుందని చెబుతున్నారు. అయినప్పటికీ అధికారులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనివలన నిత్యం రాత్రి సమయంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో గృహ వినియోగదారులు సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్తు అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే మునగ చెట్టును తొలగించి గ్రామానికి నాణ్యమైన విద్యుత్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరుచున్నారు. ఈ విషయంపై విద్యుత్ ఏఈని వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఫోను అందుబాటులో లేదు.

విద్యుత్ వైర్లను చుట్టుముట్టిన మునగ చెట్టు

వక్తృత్వ పోటీలు పరిశీలిస్తున్న ఎంఈఓ దేవరాజ్

వక్తృత్వ, వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్వర్ణాంధ్రప్రదేశ్ -2047 అంశంపై మండల స్థాయి వక్తృత్వ, వ్యాసరచన పోటీలు మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో నిర్వహించినట్లు హెచ్ఎం కె అరుణ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ దేవరాజు మాట్లాడుతూ విద్యా శాఖ ఆదేశాల మేరకు విద్యార్థుల సలహాలు, సూచనల కోసం 'స్వర్ణాంధ్ర 2047' అనే అంశంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని, దేశాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తుపై విద్యార్థుల ఆలోచనలు పరిగణలోకి తీసుకునేందుకే ప్రభుత్వం పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన పోటీలో సూరేపల్లి విద్యార్థిని వి మధు నాగ శ్రీవల్లి, పెసరలంక విద్యార్థిని ఎస్ మేఘన, వెల్లటూరు విద్యార్థిని జి వర్షిణి, వక్తృత్వ పోటీల్లో సూరేపల్లి విద్యార్థిని ఎస్ నవ్య, వెల్లటూరు విద్యార్థిని జి వరిషిణి, సూరేపల్లి విద్యార్థిని వి మధు నాగ శ్రీవల్లి ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. న్యాయ నిర్ణేతలుగా జి మురళీ మోహన్, కె శివరామకృష్ణ వ్యవహరించారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - పర్చూరు

షిర్డీ సాయిబాబా పుట్టినరోజు సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని అందంగంగా అలంకరించి ప్రత్యేక పూజలు, పాలాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కావూరి సుబ్బారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు, కుటుంబసభ్యులు

విలువలు కలిగిన జర్నలిస్టు 'కావూరి'

సీనియర్ జర్నలిస్టు సుబ్బారావు సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నో ప్రజాసమస్యలను వెలుగులోకి తెచ్చి.. వాటి పరిష్కారానికి కృషి చేసిన విలువలు కలిగిన జర్నలిస్టు కావూరి సుబ్బారావు అని పలువురు వక్తలు కొనియాడారు. సీనియర్ పాత్రికేయులు కావూరి సుబ్బారావు నాలుగో వర్ధంతి సందర్భంగా ఒంగోలు, దిబ్బలరోడ్డులోని ఆయన నివాసం వద్ద సిపిఎం, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక అవినీతి అక్రమాలను కావూరి సుబ్బారావు తన కథనాలతో వెలుగులోకి తెచ్చారని, ఈ సందర్భంలో అక్రమార్కుల నుంచి ఎన్ని బెదిరింపులు వచ్చినా వెనకడుగు వేయలేదని పేర్కొన్నారు. నేటి పాత్రికేయులకు సుబ్బారావు ఆదర్శనీయులని చెప్పారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ నమ్మిన విలువల కోసం కట్టుబడిన ఆదర్శ జర్నలిస్టు కావూరి సుబ్బారావు అని కొనియాడారు.

మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ

కావూరికి ఘన నివాళి

కావూరికి ఘన నివాళికావూరి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా ఒంగోలు, సంతపేటలోని శివం శరణాలయంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్వి బ్రహ్మం మాట్లాడుతూ నిబద్ధత గల జర్నలిస్టు కావూరి సుబ్బారావు అని పేర్కొన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా కమ్యూనిస్టుగా ఉండి.. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి కావూరి అని చెప్పారు. ఈ సందర్భంగా శివం శరణాలయంలోని వృద్ధులకు, ఒంగోలు నగరంలో 300 మంది పేదలకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, నగర అభివద్ధి కమిటీ నాయకులు టి.భక్తసింగ్‌రాజు, బత్తుల ముసలారెడ్డి, కొల్లా మధు, డాక్టర్ కే బాలచంద్రం. మెజీషియన్ రామన్న, దన్నారపు మస్తాన్‌రావు, ఒంగోలు మురళీకష్ణ, వేణు చౌదరి, కావూరి సుబ్బారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాపట్ల ఆర్‌డివోగా గ్లోరియా

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

బాపట్ల డివిజనల్ రెవెన్యూ అధికారిగా పి.గ్లోరియా శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం కలెక్టర్ జె వెంకట మురళిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమె మాట్లాడుతూ బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్డీవో గ్లోరియా

రవాణా శాఖ అధికారిగా కృష్ణపరంధామరెడ్డి

జిల్లా నూతన రవాణా శాఖ అధికారిగా తేతలి కష్ణపరంధామరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ వెంకట మురళిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

జిల్లా జలవనరుల శాఖ ఎస్ఇగా అనంతరాజు

జిల్లా జలవనరుల శాఖ ఎస్ఇగా ఎం.అనంతరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా ప్రకాష్‌రావు

జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా ప్రకాష్‌రావు బాధ్యతలు స్వీకరించారు.

29న మోడల్ టెట్ పరీక్ష

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డివైఎఫ్ఐ, యుటిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో డిఎస్‌సికి సిద్ధమయ్యే అభ్యర్థులకు ఈనెల 29న మోడల్ టెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.రవి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవి పిచ్చయ్య, కెఎఫ్ బాబు తెలిపారు. మోడల్ టెట్ పరీక్ష వాల్‌పోస్టర్లను శుక్రవారం డివైఎఫ్ఐ యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలు పివిఆర్ బాలికోన్నత పాఠశాలలో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు మోడల్ టెట్ పరీక్ష జరుగుతుందని, ఎంట్రీ ఫీజు రూ.30 నిర్ణయించామన్నారు. ఈ పరీక్ష ఒంగోలుతో పాటు దర్శి, పొదిలి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, శింగరాయకొండ, కంభం మండల కేంద్రాలలో నిర్వహిస్తున్నామన్నారు. మరిన్ని వివరాలకు యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.రవి 9848244962, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెవి పిచ్చయ్య 9705620277, కెఎఫ్ బాబు 9490300365 నెంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఈపిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు డి.వెంకటరెడ్డి, టి.రాజశేఖర్. యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఖాసిం, మీనిగా శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి

- సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి
- అధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ వ్యవసాయ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ, సెరీకల్చర్, మార్కెటింగ్ అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను, సాధించిన ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, లక్ష్యాలను, పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి 15 రోజులకొకసారి వ్యవసాయం, అనుబంధ శాఖల పనితీరును సమీక్షిస్తానని, ఈ-పంట నమోదు, ఈకెవైసి వంద శాతం జరిగేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రబీ 2024 కు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ 2024లో 45 వేల సిసిఆర్‌సి కార్డులు కౌలు రైతులకు ఇచ్చేలా లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 42,033 కార్డులు జారీ చేశారని, మిగిలిన కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా, పంట విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మత్స్య, పశు సంపదపై ప్రత్యేక దృష్టి సారించి.. రైతాంగానికి అవసరమైన సూచనలు సలహాలు ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు పటిష్ఠంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతు పండించిన పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు కలిగేలా మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబిరాణి, జిల్లా మత్స్యశాఖ అధికారి ఏ.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వైఎంఎన్ఎల్ గోపిచంద్, ఎపిఎంఐపి పీడీ పివి.రమణ, జిల్లా సెరీకల్చర్ అధికారి సుజయ్‌కుమార్, మార్కెటింగ్, ఎపి సీడ్స్ శాఖల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ప్రారంభిస్తాం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి కథనానికి స్పందన

ఉపాధి పనులను త్వరలోనే ప్రారంభించి కూలీలకు పనులు కల్పిస్తామని యర్రగొండపాలెం ఇంచార్జి ఎంపిడివో ఎండి సలీం, పెద్దదోర్నాల ఎంపిడివో ఎం నాసర్‌రెడ్డి, పుల్లలచెరువు ఇంచార్జి ఎంపిడివో ఎం మరియదాసు తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 25వ తేదిన 'ఉపాధి ఏదీ' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ఈ ముగ్గురు అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎన్నికలు రావడం, ఆ తర్వాత నూతన ప్రభుత్వం ఏర్పడడంతో పనులలో జాప్యం జరిగిందన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనుల సీజన్ ప్రారంభమైందన్నారు. ఎవరైనా పని కావాలని వస్తే వెంటనే పనులు చేపడతామని తెలిపారు.

భూసేకరణ పనులు పూర్తి చేయండి

అధికారులకు జేసీ గోపాలకృష్ణ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో నుంచి వెళ్తున్న జాతీయ రహదారులు, ప్రతిపాదిత రైల్వే మార్గాలకు పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ అధికారులను ఆదేశించారు. ఈ పనులకు సంబంధించిన అధికారులతో శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే మార్గంతో పాటు 565, 544(డి), 544(జి), 216, 765, 167(బీ) జాతీయ రహదారులను సంబంధించిన పెండింగ్ భూ సేకరణ పనుల వివరాలను జెసి అడిగి తెలుసుకున్నారు. పునరావాసం, పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం, కోర్టు కేసులపై ప్రత్యేక దష్టి పెట్టి పరిష్కరించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్, ఒంగోలు ఆర్డీవో జివి సుబ్బారెడ్డి, జాతీయ రహదారులు, రైల్వే శాఖ అధికారులు, సంబంధిత మండలాల తహశీల్దారులు పాల్గొన్నారు.

పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా 'మాగుంట'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నియమించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా నియమించటానికి సిఫారసు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకంలో తనకు తోడ్పాటు అందించిన సహచర పార్లమెంటు సభ్యులు, ప్రకాశం జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

పర్యాటక రంగ అభివృద్ధికి సమిష్టి కృషి

సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జేసీ ప్రఖర్‌జైన్

పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా మరింత అభివద్ధి కానుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం కలెక్టరేట్లో శుక్రవారం జరిగింది. పర్యాటక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. 2024 సంవత్సరంలో 'పర్యాటకం–శాంతి' అనే నినాదంతో వేడుకలు జరుగుతున్నాయన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర, విజన్ బాపట్ల నినాదంతో గ్రోత్ ఇంజన్‌లా ముందుకు వెళ్తుందన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగానికి రూ.100 కోట్ల నిధులు రానున్నాయన్నారు. బీచ్‌ల వద్ద పర్యాటకులు నాలుగైదు రోజులపాటు ఉండేలా అన్ని వనరులూ సమకూరుతాయని తెలిపారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణం, వసతి సౌకర్యాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రకతి సిద్ధంగా ఏర్పడిన బీచ్‌లు అభివద్ధి కానున్నాయని వివరించారు. 76 కిలోమీటర్ల తీర ప్రాంతం పరిశుభ్రంగా ఉండడం, పద్యశాసనం, మోటుపల్లి ఓడరేవు, బౌద్ధ స్తూపం, భావన్నారాయణస్వామి దేవాలయాలు ప్రాచీన చరిత్రకు నిలువెత్తు నిదర్శనాలన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం అభివద్ధి చేయడానికి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించనుందన్నారు. పర్యాటక దినోత్సవంలో భాగంగా బాపట్ల జిల్లాలోని బీచ్‌లన్ని తెరిచినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ప్రకటించారు. బాపట్ల జిల్లాలోని బీచ్‌లకు పర్యాటకులు నిరభ్యంతరంగా రావచ్చని తెలిపారు. బీచ్‌ల వద్ద గజ ఈతగాళ్లను నియమించామన్నారు. సముద్రంలో మునగడానికి వచ్చిన పర్యాటకులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా 100 మీటర్లకు ఒక గజ ఈతగాడు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.

బాపట్ల జిల్లాలోని బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ స్థాయి రానుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ప్రపంచ పర్యాటక సంస్థ ఇప్పటికే పరిశీలన ప్రక్రియ ప్రారంభించిందన్నారు. మన జిల్లాలోని బీచ్‌లు పరిశుభ్రంగా ఉండడం, సముద్రంలోని నీరు ఎలాంటి రసాయనాలతో కలుషితం కాలేదన్నారు. ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతంగా ప్రత్యేక గుర్తింపు లభించడానికి రెండో దశ పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాల అభివద్ధికి ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు అందుతాయన్నారు. పర్యాటకుల కోసం బీచ్‌ల వద్ద కుర్చీలు టేబుల్స్‌ను రిసార్ట్స్, హోటళ్ల యజమానులు ఏర్పాటు చేయాలని సూచించారు. గజ ఈతగాళ్లకు పంచాయితీల నుంచి వేతనం చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. తక్షణమే పరిశీలించి, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పి సురేష్ పాల్గొన్నారు.